# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440


సర్క్యులర్ నెం.17/2023 తేది.13-02-2023

## హోలీ పండుగ శుభాకాంక్షలతో...



**డియర్ కామ్రేడ్స్,**

తేది. 02-12-2022న జరిగిన వేజ్ రివిజన్ సమావేశము తరువాత తిరిగి సమావేశము జరుగ లేదు. స్టాగ్నేషన్‌లు లేకుండా స్కేల్స్‌ను రూపొందిస్తామన్న మేనేజ్‌మెంట్ 0% ఫిట్‌మెంట్ తో స్కేల్స్‌ను తయారు చేసి యూనియన్‌లకు ఇచ్చినది. 5% ఫిట్‌మెంట్ కన్న తక్కువగా తమకు సమ్మతం కాదని యూనియన్‌లు తెలియచేసిన మేనేజ్‌మెంట్ నుండి స్పందన లేదు. కావున బి.ఎస్.ఎన్.ఎల్.లో నున్న నాన్-ఎగ్జిక్యూటీవ్ యూనియన్‌లను ఒక త్రాటి మీదికి తెచ్చి మేనేజ్‌మెంట్‌పై ఒత్తిడి పెంచాలని 23-01-2023న జరిగిన ఆన్‌లైన్ సమావేశములో నాన్-ఎగ్జిక్యూటీవ్ యూనియన్ / అసోసియేషన్‌ల ప్రధాన కార్యదర్శులు చర్చించుకొని ఫోరంగా ఏర్పడినారు. ఆ సమావేశములో ముఖ్యంగా మూడు సమస్యలపై కలిసి పోరాడాలని నిర్ణయించారు. ప్రధానమైనవి 3వ వేజ్ రివిజన్ రెండవది న్యూ ప్రమోషన్ పాలసీ, మూడవది బి.ఎస్.ఎన్.ఎల్.లో 4 జి/5జి ని త్వరగా ప్రారంభించాలని మరియు 07-02-2023 న దేశం మొత్తంలో విరామ సమయంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించి అన్ని జిల్లాలు /రాష్ట్రాలలో లంచ్ అవర్ డెమానిస్ట్రేషన్లు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమములో పాల్గొన్న కార్మికులకు విప్లవాభివందనాలు.

ఇదే రోజు అనగా తేది. 07-02-2023 న నాన్ ఎగ్జిక్యూటీవ్ యూనియన్ / అసోసియేషన్ నాయకులు సమావేశము జరిపి పరిస్థితిని గమనించి, ముందుగా డాట్ కార్యదర్శిని మరియు కేంద్ర కమ్యూనికేషన్‌ల మంత్రి గారిని కలిసి మాట్లాడాలని నిర్ణయించారు. **బి.ఎస్.ఎన్.ఎల్.లోని ఉద్యోగులకు తేది. 01-01-2017 నుండి రావలసిన 3వ వేజ్‌రివిజన్‌ను తొందరగా ఇవ్వాలని కోరాలని నిర్ణయించారు. మన ప్రయత్నాలు సఫలీకృతము కానిచో తిరిగి సమావేశము జరిపి తదుపరి కార్యక్రమాన్ని నిర్ణయించాలని నిర్ణయించటము జరిగినది.**

(1) తేది.06-01-2023న హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశము జిల్లా యూనియన్ ఆఫీసులో కా॥ పరంజ్యోతి గారి అధ్యక్షతన జరిగింది. కా॥ వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి జిల్లాలోని సమస్యలు, వాటిని పరిష్కరింపచేయుటకు చేస్తున్న పరిస్థితులను వివరించారు. కా॥ బి. సునిత రాష్ట్ర అధ్యక్షులు, కా॥ సత్యనారాయణ సహ ఉపాధ్యక్షులు కా॥ సుధాకర్ సర్కిల్ ఎ.సి.ఎస్., కా॥ ఎన్.కె జైన్ సర్కిల్ ప్యాట్రన్ మరియు బ్రాంచి, జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరై ప్రసంగించారు. 9వ మెంబర్ షిప్ వెరిఫికేషన్‌లో సహకరించిన వారందరికి జిల్లా యూనియన్ కృతజ్ఞతలు తెలియచేసింది. పద్మరావునగర్‌లో నున్న యూనియన్ బిల్డింగ్ గూర్చి కా॥ ముత్తు గారు అన్ని వివరాలు తెలియచేస్తూ ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి జి.ఎస్., సి.ఎస్. గార్లకు పంపించినారు. కా॥ ఎన్. వెంకటేశ్వర్లు మాజీ ఎ.సి.ఎస్. గారు సమావేశానికి వచ్చిన వారందరికి భోజన సదుపాయము కల్పించారు. వారికి ధన్యవాదములు.

(2) 19న జాతీయ "క్యారమ్స్" పోటీలు కౌలాలంపూర్‌లో డిశంబర్ 27 నుండి డిసెంబర్ 30 వరకు జరిగినవి. ఆ పోటీలో తెలంగాణ రాష్ట్రం నుండి 12 మంది ప్లేయర్స్ (మెన్ & ఉమెన్) హాజరై 20 సంవత్సరాల తర్వాత దేశం (బి.ఎస్.ఎన్.ఎల్)లో రెండవ స్థానం సాధించి అందరి మన్ననలను పొందారు. వారందరికి పేరు పేరున సర్కిల్ యూనియన్ శుభాభివందనములు తెలియజేస్తుంది. వారు భవిష్యత్తులో కూడా తెలంగాణ రాష్ట్రానికి బి.ఎస్.ఎన్.ఎల్.లో మంచి పేరు తేవాలని ఆశిస్తున్నాను.

(3) ఎట్టకేలకు టి.టి.. జిల్లాలలోని ఖాళీల ఆధారంగా పరీక్ష నిర్వహించుటకు కార్పోరేట్ ఆఫీసుముందుకు వచ్చి దేశంలో 15 సర్కిల్స్‌లలో మాత్రమే ఖాళీలున్నాయని గుర్తించి పరీక్ష జరుపాలని నిర్ణయించారు. పరీక్ష తేది తర్వాత ప్రకటిస్తారు. ఈ పరీక్ష 2020, 2021, సం॥ల ఖాళీల ఆధారంగా జరుగునని తెలిపింది. మొత్తం ఖాళీల సంఖ్య (15 రాష్ట్రాలలో) 452, 2020 సం॥కి గాను 59 ఖాళీలకు, 2021 సం॥నికి 393 ఖాళీలకు ఈ పరీక్ష ఆన్‌లైన్‌లో జరుగునని తెలిపింది. పరీక్ష ఫీజ్ రూ. 500/-లు (ఒ.సి. అభ్యర్థులకు) రూ. 250/-లు ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు నిర్ణయించారు. ఇది కూడా అన్‌లైన్‌లో పే చేయాలని చెప్పారు.

**ఒకసారి పరీక్ష ఫీజ్ పే చేసిన తరువాత ఏ కారణం చేతనైనా పరీక్ష జరుగక పోయినచో ఫీజ్ రిటర్న్ చేయబడదని కూడా తెలియచేశారు. ఈ పరీక్షలో నెగిటీవ్ మార్కింగ్ యుంటుంది. ఎవరైనా జవాబులు తప్పుగా వ్రాసినచో 25% మార్కులు (ఆ ప్రశ్నకు సంబంధించి) తగ్గిస్తారు గుర్తించాలి. కావున రానిచో ఒదిలిపెట్టాలి కానీ తప్పుగా వ్రాయొద్దని మనవి. ఈ పరీక్షకు రెండు పేపర్లు ఉంటావి. పరీక్ష ఒక రోజే జరుగుతుంది. తెలంగాణాలో ఈ పరీక్ష హైదరాబాద్‌లో జరుగును.50% డిపార్టుమెంట్ కోటాలో పరీక్ష వ్రాయు అభ్యర్థులకు వయస్సులో నిబందన లేదు. కాని 50% డైరెక్టు రిక్రూట్‌మెంట్ కోటాలో డిపార్టుమెంట్ వారు పరీక్ష వ్రాయాలనుకుంటే వయస్సులో నిబంధన యున్నది గుర్తించగలరు.**

**మన రాష్ట్రంలో 2020 సం॥నికి 1 ఖాళీ అని 2021 సం॥నికి 6 ఖాళీలున్నాయని తెలియచేశారు. అంటే తెలంగాణలో మొత్తం 7 ఖాళీలు అని తెలియజేశారు. రెండు పేపర్లలో 37% (ఒ.సి), 30% (ఎస్సీ) వచ్చినవారు పాస్ అయినట్లుగా గుర్తిస్తారు. ఎక్కువ మందికి 37% (ఒ.సి), 30% (ఎస్సీ) వారికి వచ్చినచో అందులో ఎక్కువ వచ్చిన వారిని గుర్తించి మెరిట్ లిస్ట్ విడుదల చేస్తారు (ఖాళీల ప్రకారమే). పరీక్షకు హాజరవుతున్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టి వారికి ప్రీ ట్రైనింగ్ క్లాసెస్ పెట్టాలని సర్కిల్స్‌కు తెలియచేశారు.**

ఖాళీలు పెంచటం గూర్చి, పరీక్షఆఫ్‌లైన్‌లో జరిపించాలని కేంద్ర యూనియన్ పై అధికారులతో చర్చించుచున్నారు. మరియు 2018-2019లో పరీక్ష గూర్చి ఫీ పే చేసిన వారికి రిఫండ్ చేయాలని కూడా డైరెక్టర్ (హెచ్.ఆర్.) కు తెలియచెప్పుతు ఉత్తరం కూడా వ్రాసారు గమినించాలి.

వి.ఆర్.ఎస్.-19 తర్వాత వాస్తవ పరిస్థితులను (జిల్లాలలో) తెలుసుకోకుండా బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజిమెంట్ ఏక పక్ష నిర్ణయాలు తీసుకొనుట సహించరానిది. ఇది వరకు జె.ఇ. పరీక్ష జరుపుటలో ఇదే విధంగా చేసారు. ఇది ఒక కంటి తుడుపు చర్యలాగా యున్నది. మన కేంద్ర యూనియన్ సంబంధిత అధికారులతో తమ నిరసన తెలియజేశారు. కానీ మేనేజ్‌మెంట్‌లో చలనం లేదు.

(4) యూనియన్‌లకు ఇచ్చే అకామిడేషన్ పై కమిటీ వేశారు. దాని రిపోర్టు వచ్చిన తరువాత ఏ స్థాయి వరకు అకామిడేషన్ ఇవ్వాలి ఎలా ఇవ్వాలి / ఎక్కడ ఇవ్వాలి అనేది స్పష్టము కాగలదు. ఇమ్యూనిటీ మాత్రం ఎస్.ఎస్.ఎ. వరకు వర్తిస్తుందని తెలియవచ్చింది. ఇమ్యూనిటీ గూర్చి అన్ని స్థాయిలలో ఎక్కడెక్కడ ఎవరెవరు యున్నారు? ఎప్పటి నుండి యున్నారు అని వివరాలు సేకరించటానికి ప్రొఫార్మా ఇచ్చారు. ఈ విషయాన్ని పోర్టల్‌లో ఉంచుతామని కార్పోరేట్ అధికారులు తెలియజేశారు, గుర్తించాలి.

(5) పెన్షన్ రివిజన్ గూర్చి ఇంకా స్పష్టత రాలేదు. పెన్షనర్స్ అసిసియేషన్‌లు చాల ప్రయత్నాలు చేస్తున్నాయి..వారికి విప్లవాభివందనాలు.

(6) సర్కిల్ కార్యవర్గ సమావేశాలు మార్చిమొదటి వారంలో మహబూబ్‌నగర్ పట్టణములో జరుగును. వివరాలు తెలియజేయగలను.

ఎ. రాజమౌళి

**(ఎ. రాజమౌళి)**
**సర్కిల్ కార్యదర్శి,**
**తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.**